# దెయ్యాల భయం

ముషనూరి

నారాయణరావు పోలీసు శాఖలో సర్కిలిన స్పెక్టరుగా పనిచేసున్నాడు అతనికి ఒకదే కొడుకు ఆతనితల్లి, భార్య, మేనల్లుడు, అందరూ ఒక ఇంట్లోనే వుంటున్నారు. మేనల్లుడు అనందరావు ఆపేడే కాలేజీలో చేరాడు.

నారాయణరావు నిజంగా ఎక్కువ పెద్దకేసులు పట్టలేదు అసలు పెద్ద కేసుల్లో పని చేసాడో లేదోకూడా అనుమానమే. పనిచేసినా చెయ్యకపోయినా అందరితోనూ డాబులుమాత్రం భాగా చెప్పడం మాత్రం చెప్పేసేవాడు అనేకమంది గజదొంగలు తన చేతులద్వారానే జైలుకు వెళ్లారనీ, అనేక హత్యాపరాధాలు తనే విజయంకావించాననీ చెప్తూవుండేవాడు. దొంగలు హంతకులు కూడా తనంటే నిద్రలోకూడా లేచి కలవరిస్తారని కూడా చెబుతూవుండేవాడు, ఈ విధంగా చేతల్లో ఎలా ఉన్నా మాటల్లో అనేకమంది హంతకుల్ని, దొంగల్ని హడలు కొట్టేస్తువుండేవాడు

ఒకరోజు నారాయణరావు ఆఫీసుకు బయలు దేరుతూ వుండగా ఒక టెలిగ్రాము వచ్చింది తన మేనత్త మనుమరాలు పోయిందని. వెంటనే లోపలికెళ్ళి తల్లితోనూ భార్యతోనూ చెప్పి వెళ్ళిపోయాడు. ఆరోజు కొంతపని మూలకంగా ఆతను రాత్రయినా ఇంటికిరాలేదు తల్లి ఫలహారం చేసి ప్రక్కవాళ్ళ ఇంటికి పిచ్చపాటి మాట్లాడటానికి వెళ్ళింది ఆనందు సినిమాకి వెళ్ళాడు, భార్య రాజ్యం పిల్లవాడిని పడుకోబెట్టి దగ్గర కూర్చుని పుస్తకం చదవడం ప్రారంభించింది ఇంతలో వంటింట్లో ఏదో చప్పుడయ్యింది ఏమిటో వెళ్ళిచూద్దామని బయలుదేరింది కాని తీరా గదితలుపు తీసి వరండాలో కాలు పెట్టబోయేసరికి ఆ వరండా మెట్లదగ్గర తెల్లని బట్టలు కట్టుకుని ఒక మనిషి నిలబడ్డట్టు అయింది వెంటనే కాళ్ళల్లోంచి వణకు పుచ్చుకుని నోరుతడి అరిపోయింది. మనిషి కదల్లేక పోయింది. వళ్ళంతా చెమటలు పట్టేశాయి. పదినిమషాలు కదల్లేదు అప్పుడు మిగిలిన ధైర్యం పోగుచేసుకుని లోపలికి వెళ్ళిపోయి తలుపు గభాలన వేసేసి లోపల పిల్లవాడిని గట్టిగా కౌగలించుకుని గజగజలాడిపోతూ పడుక్కుంది-కాని ఇంతలో బల్లమీద ఉన్న టెలిగ్రాము కనిపించేసరికి ఆ పోయినావిడ సగగతి జ్ఞాపకం వచ్చింది- తప్పకుండా అవిడే దెయ్యమై వచ్చింది తమ ఇంటికి అని స్థిరం చేసుకుని ఇంకా చెమటలు కక్కడం ప్రారంభించింది- పోనీ మరిచిపోదామని పుస్తకం తీసి చదవడానికి ప్రారంభించింది కాని కళ్ళు చీకట్లు కమ్మాయి ఒక ఐదు నిమిషాలు తల తిరిగింది. ఏమీ కనిపించలేదు. ఇంతల్లో రాత్రి పాలు పోసేది వచ్చింది. వెంటనే లేచి దానిచేత అత్తగారికి కబురు పంపింది. కాని అత్తగారు మంచి మాటల సందడిలో ఉండడం మూలాన "అలాగే అనేసి తిరిగి కబుర్లు ప్రారంభించింది, కాని కోడలు మళ్లీ 'దెయ్యాన్ని చూసి జడుసుకున్నానని' కబురు చేసింది. అత్తగారు సరేనని లేచి బయలుదేరి వెళ్ళింది. వస్తూనే "దెయ్యమేమిటి? దెయ్యమెక్కడిదిప్పుడు?" అంది కోడలు అంగలారుస్తూ తలుపుతీయ్యకుండానే వరండావైపు చూచింద అత్తగారు నెమ్మదిగా తొంగి చూచిం- అంతే ఆవిడ అక్కడే కూలబడింది మూర్ఛపోయినంత పనిచేసి నెమ్మదిగా సర్దుకుని కోడలకేసి బిక్కుబిక్కుమంటూ చూడటం మొదలుపెట్టింది. అవిడకు తన పూర్వపురోజుల్లో

దెయ్యాల్ని గూర్చి విన్న కథలన్నీ జ్ఞాపకం రావడం మొదలెట్టాయి. వెయ్యి దేవుళ్ళకి మొక్కింది ఇద్దరూ ఊపిరి బిగపట్టుకుని కూర్చున్నారు. చీమ చిటుక్కుమంటే ఉలిక్కిపడుతూ రాత్రి పదకొండు గంటలదాకా గడిపేరు అప్పుడు ఆనందు, నారాయణ ఇద్దరూ వచ్చారు. వీళ్ళిద్దరినీ చూసేసరికి ఆశ్చర్యంవేసి "ఏం అలావున్నారు?" అని అడిగారు దెయ్యంకథ చెప్పారు నారాయణ "బాగుంది ఎవడో దొంగఅయి వుండాలి" అన్నాడు, కాళ్లు కడుక్కుందుకు నీళ్ళమన్నాడు భార్యని. "బాబోయి నేను గదిదాటి వెళ్ళను" అంది రాజ్యం. తల్లిని సాయం వెళ్ళమన్నాడు "ఉహూ! అంది ఆవిడ. భార్యని కోప్పడ్డాడు" చంపినా వెళ్ళను పొమ్మంది. నారాయణ ఆనందుని వెళ్ళమన్నాడు, అంతా వింటున్న ఆనందు చదువుకునే వాడిలా పుస్తకాలు ముందేసుకుని కూర్చున్నాడు కానీ అక్షరాలన్నీ దెయ్యాలయి పీకుతున్నట్టయింది ఆదేమిటో మాద్దాం సాయం రమ్మన్నాడు నారాయణ ఆనందుని. మొత్తంమీద అతనికి అందరికన్నా ఎక్కువ భయం కాని భయమని ఎవరికీ తెలియకూడదు

కాని ఆనందు ఆ మాట వినేసరికి ఇంటికి రాగనే ఆకలి అన్నం అన్నవాడు కడుపు నొప్పని మంచమెక్కి ముసుగుతన్నాడు. కొంతసేపు వెనక ముందులాడి నారాయణ తన పోలీసు పిసలు తీసుకుని. తల్లికి ఒక కఱ్ఱయిచ్చి, భార్యకి లాంతరిచ్చి అందరూ చప్పుడుచెయ్యకుండా నెమ్మదిగా తలుపులు తీసుకుని బయటికి వచ్చారు. పరే! ఇంత సటాటోపం ఎందుకయ్యా అంటే!

నారాయణరావు ఇనస్పెక్టరు ఉద్యోగంలో జేరకముందు తుపాకీ కాల్చటం నేర్చుకునే నిమిత్తం స్వయంగా స్వహస్తాలతో తయారుచేసుకున్న గడ్డిబొమ్మ ఒళ్లంతా చిల్లులుపడి ఛిద్రంగా గోడమూల ఉంది


